# ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.

**పత్రికా ప్రకటన.** **తేదీ.31.10.2025.**

## జాతీయ సమైక్యతా దినోత్సవం (రాష్ట్రీయ ఏక్తా దివస్) సందర్భంగా సమైక్యతా రన్ ను నిర్వహించిన ఎన్.టి.ఆర్.జిల్లా పోలీసులు

దేశ సమైక్యతను మరియు సమగ్రతను చాటిచెప్పిన స్వాతంత్ర్య సమరయోధుడు, ఉక్కుమనిషి, దేశ ఐక్యతా వాది మరియు భారతదేశ తొలి ఉప ప్రధాన మంత్రి శ్రీ సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి జన్మదినాన్ని పురస్కరించుకుని ది.**31.10.2025** వ తేదీన జాతీయ సమైక్యతా దినోత్సవం (రాష్ట్రీయ ఏక్తా దివస్) సందర్భంగా ఎన్.టి.ఆర్.జిల్లా నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్. గారి ఆదేశాల మేరకు ఏ.ఆర్.ఏ.డి.సి.పి. కె.కోటేశ్వరరావు గారు సిటీ ఆర్మడ్ రిజర్వ్ గ్రౌండ్ నందు శ్రీ సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.

అనంతరం విజయవాడ వ్యాస్ కాంప్లెక్స్ నుండి కలెక్టర్ వద్దకు వెళ్లి తిరిగి వ్యాస్ కాంప్లెక్స్ వరకు సమైక్యతా రన్ ను నిర్వహించడం జరిగింది.

ఈ సమైక్యతా రన్ ను విజయవాడ బందర్ రోడ్డులోని వ్యాస్ కంప్లెక్స్ వద్ద డిప్యూటీ పోలీస్ కమీషనర్ ఎస్.వి.డి ప్రసాద్ గారు ముఖ్య అతిధిగా పాల్గొని జెండా ఊపి ప్రారంభించారు. వ్యాస్ కంప్లెక్స్ నుండి ప్రారంభమైన ఈ రన్ లో ఎస్.వి.డి.ప్రసద్ గారు, ఏ.డి.సి.పి. కె.కోటేశ్వరరావు , ఏ.సి.పి.లు, ఇన్స్పెక్టర్లు పోలీస్ సిబ్బంది జాతీయ జెండాలను మరియు వివిధ రకాల ప్లకార్డ్ ద్వారా జాతీయ సమైక్యతను తెలియజేస్తూ కలెక్టర్ గారి కార్యాలయం వద్దకు వెళ్లి తిరిగి వ్యాస్ కాంప్లెక్స్ వరకు ఈ రన్ సాగింది.

అనంతరం సిటీ ఆర్మడ్ రిజర్వ్ గ్రౌండ్స్ నందు అధికారులు మరియు సిబ్బంది అందరూ "దేశ ఐకమత్యం, సమగ్రత, భద్రతను కాపాడటానికి స్వయంగా అంకితమవుతానని, అంతేగాక, ఈ సందేశాన్ని తోటివారందరిలో విస్తరింపచేయడానికి గట్టిగా కృషి చేస్తానని సత్యనిష్టతో ప్రతిజ్ఞ చేస్తున్నాను. సర్దార్ వల్లభాయ్ పటేల్ యొక్క దార్శనికత, చర్యల వల్ల లభ్యమైన నా దేశ ఏకీకరణ స్పూర్తితో నేను ఈ ప్రతిజ్ఞ చేస్తున్నాను. అంతేగాక, నా దేశ అంతర్గత భద్రతను పటిష్టపరచడానికి స్వీయ తోడ్పాటునందిస్తానని సత్యనిష్టతో తీర్మానం చేస్తున్నాను." అని ప్రతిజ్ఞ చేయడం జరిగింది. అనంతరం సిబ్బందితో సమావేశం నిర్వహించి వారి సమస్యలు, సూచనలు అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది సంక్షేమం కోసం తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఏ.ఆర్.ఏ.డి.సి.పి. కె.కోటేశ్వరరావు గారు తెలియజేసారు.

ఈ కార్యక్రమంలో డి.సి.పి శ్రీ ఎస్.వి.డి. ప్రసాద్ గారు, ఏ.ఆర్. ఏ.డి.సి.పి. కె.కోటేశ్వరరావు గారు, ఏ.సి.పి.లు, ఇన్స్పెక్టర్లు, ఆర్.ఐ.లు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.